ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 25.09.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా అనేక అంతరాయాలు, అనిశ్చితి కొనసాగుతున్నప్పటికి భారత్ - మెరుగైన అభివృద్ధి సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజస్తాన్ లో లక్షా 22 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
3. భారత్ - తొలిసారి రైలుపై నుంచి అగ్ని ప్రైమ్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది.
4. ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈ రోజు దుబాయ్ లో జరిగే మ్యాచ్ లో పాకిస్తాన్ - బంగ్లాదేశ్ తో తలపడుతుంది.

---------------------

**REV. PM- UP TRADE SHOW**

ప్రపంచవ్యాప్తంగా అనేక అంతరాయాలు, అనిశ్చితి కొనసాగుతున్నప్పటికి భారత్ మెరుగైన అబివృద్ధి సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. భారత ప్రగతికి ప్రపంచ పరిణామాలు అడ్డుకావడం లేదని స్పష్టం చేశారు. గ్రేటర్ నోయిడాలో ఆయన ఈరోజు ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించి ప్రసంగించారు. భారత్ ఆత్మ నిర్భరత సాధించే దిశగా పటిష్టంగా అడుగులు వేస్తోందన్నారు. భారత్ లో ఉపయోగించే వస్తువులన్నీ భారత్ లోనే తయారు కావాలని సూచించారు. చిప్స్ నుంచి మొదలుకుని షిప్స్ దాకా అన్ని భారత్ లోనే తయారు కావాలన్నారు. భారత్ లో ఇప్పటికే అమలులో ఉన్న యూపీఐ, ఆధార్ తదితర వ్యవస్థల ద్వారా అందరికి మేలు జరుగుతుందన్నారు.

**BYTE MODI – FINTECH**

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. తాజా వాణిజ్య ప్రదర్శనలో 2 వేల 200 మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు ప్రదర్శించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తాజా వాణిజ్య ప్రదర్శనలో రష్యా భాగస్వామ్యమైందని తెలిపారు.

**BYTE PM MODI RUSSIA**

యూపీ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ప్రదర్శన ఈ నెల 29 వరకు కొనసాగుతుంది. ప్రదర్శనలో భాగంగా హస్తకళల ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తులు, వ్యవసాయం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆయుష్ తదితర రంగాలకు చెందిన ఉత్పత్తులను ఈ షోలో ప్రదర్శిస్తారు.

**NSD**

-----------------------

**PM VISIT RAJASTAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజస్తాన్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా లక్షా 22 వేల ఒక వంద కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. బన్స్వారాలో జరిగే బహిరంగ సంభలో ప్రసంగిస్తారు. పీఎం కుసుమ్ లబ్దిదారులతో ముచ్చటిస్తారు. 42 వేల కోట్ల రూపాయల విలువైన అణుశక్తి విద్యుత్తు నిగం లిమిటెడ్ కు చెందిన మహి బన్స్వారా రాజస్తాన్ అటామిక్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. 19 వేల 210 కోట్ల రూపాయల విలువైన హరిత శక్తి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. జైసల్మేర్ తదితర ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

**NSD**

-----------------------

**RAJNADH SINGH**

స్వచ్చత హీ సేవ' ప్రచారంలో భాగంగా పారిశుధ్య కార్మికులను - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.... స్వచ్ఛ భారత్ అభియాన్' దేశంలోని ప్రతి ఒక్కరినీ విప్లవం రూపంలో చేరిన తీరు అద్భుతంగా ఉందని అన్నారు. ఆ విప్లవంలో భాగంగానే దేశం నేడు స్వచ్ఛత

దివస్‌ను జరుపుకుంటోందని అన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా న్యూఢిల్లీలో జరిగిన స్వచ్ఛత హీ సేవ 2025 ప్రచారంలో పాల్గొన్నారు.

**S/B RAJNADH SINGH**

**NSD**

----------------------

**INDIA- MISSILE**

భారత్ తొలిసారి రైలుపై నుంచి అగ్ని ప్రైమ్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. అతితక్కువ సమయంలో అవసరమైన చోటుకు తరలించి ప్రయోగించేలా రైలు ఆధారిత మొబైల్ లాంఛింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన రైల్ బేస్డ్ మొబైల్ లాంఛర్ నుంచి తొలిసారి క్షిపణి ప్రయోగం చేపట్టినట్లు వెల్లడించారు. రైల్ నెట్‌వర్క్ సాయంతో ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండా దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి.. తక్కువ సమయంలో శత్రువు కంటపడకుండా ప్రయోగించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రక్షణ పరిశోధనాభివద్ధి సంస్థ డీఆర్‌డీవో ను అభినందించారు.

**NSD**

----------------------

**MORN.PM - WORLD FOOD INDIA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు న్యూఢిల్లీలోని భారత మండపంలో వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భారత ఆహార రంగానికి సంబంధించి అలాగే సేంద్రీయ ఆహారంపై ప్రదర్శనలు ఉంటాయి. భారత ఆహార రంగంలో అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర రాష్ట్ర ఉమ్మడి ప్రాతనిధ్యంలో జరిగే ఈ కార్యక్రమంలో 21 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. లక్ష మందికి పైగా సందర్శకులు దీన్ని సందర్శిస్తారని భావిస్తున్నారు. ఆహార రంగంలో 26 వేల మంది లబ్ధిదారులకు 770 కోట్ల రూపాయల సాయాన్ని పంపిణీ చేస్తారు.

**NSD**

----------------------

**PREZ-VRINDAVAN**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌ను సందర్శిస్తారు. రాష్ట్రపతి సఫ్దర్‌జంగ్ రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైలులో అక్కడికి చేరుకుంటారు. బృందావన్‌లో రాష్ట్రపతి శ్రీ బాంకే బిహారీ ఆలయం, నిధివన్, కుబ్జా కృష్ణ మందిర్‌లలో పూజలు చేస్తారు. రాష్ట్రపతి బృందావనంలోని సుదామ కుటిని కూడా సందర్శించి, మధురలోని శ్రీ కృష్ణ జన్మస్థాన్‌లో ప్రత్యేక పూజలు చేస్తారు.

**NSD**

-----------------------

**MORN. CDS TENURE EXTENDED**

భారత రక్షణ శాఖ సిబ్బంది అధిపతి - జనరల్ - అనిల్ చౌహాన్ పదవీ కాలాన్ని వచ్చే ఏడాది మే 30 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సీడీఎస్ హోదాలో.. దేశ మిలిటరీ వ్యవహారాల కార్యదర్శిగానూ ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. సెప్టెంబర్ 30తో సీడీఎస్ గా అనిల్ చౌహాన్ సర్వీసు ముగియనుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 2022 సెప్టెంబర్ 28న ఆయన సీడీఎస్ గా నియమితులయ్యారు. అనిల్ చౌహాన్ సేవలకు గాను పరమ్ విశిష్ట సేవ పతకం, ఉత్తమ్ యుద్ధ్ సేవా పతకం, అతి విశిష్ట్ సేవా పతకాలు లభించాయి.

**NSD**

-----------------------

**ASIA CUP CRICKET**

ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా దుబాయ్ లో ఈరోజు పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య నాకౌట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ లో విజేత ఇప్పటికే ఫైనల్ చేరుకున్న భారత్ తో తలపడుతుంది. మరోవైపు నిన్న జరిగిన మ్యాచ్ లో భారత్... బంగ్లాదేశ్ ను 41 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168

పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు చేశాడు. 169 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది.

**NSD**

-----------------------

**MORN. ICC-US SUSPENSION**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్యత్వం నుంచి అమెరికా జట్టును సస్పెండ్ చేశారు. ఐసీసీ రాజ్యాంగ నియమాలను అనుసరించడంలో అమెరికా జట్టు వరుసగా విఫలమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. క్రికెట్ ప్రయోజనాలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

-----------------------

**IMD WEATHER**

విదర్భ, ఛత్తీస్ గఢ్ ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరిస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, కర్నాటక, తమిళనాడు, కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**NSD**

-----------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 28, ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 126వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార,

ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

----------------------

**NEELAM: ABHISHEK MP-I**
**25.09.2025**

**REV. PM- UP TRADE SHOW (EARLY)**

Prime Minister Narendra Modi has said that despite global disruptions and uncertainty, India's growth remains remarkable. Inaugurating Uttar Pradesh International Trade Show in Greater Noida this morning, Mr Modi said, disruption do not distract the country, but it find new direction and new opportunities within those circumstances. He said, amidst these disruptions, today India is strengthening the foundation for the coming decades and in this lies the country's resolve, the mantra of Atmanirbhar Bharat. Mr Modi said, India must become self-reliant. He said, every product that can be made in India should be made in India. The Prime Minister said, Government is focusing on Make In India and aims to make chips to ships in country. Mr Modi said, India has created open platforms like UPI, Aadhaar, DigiLocker, ONDC which are taking everyone along and giving opportunities to everyone. He said, it means platforms for all and progress for all. Mr Modi said, today, through the Government e Marketplace GeM portal, around 25 lakh sellers and service providers are providing supplies to the government. He said, these are small shopkeepers and traders who can sell their products to the government. The Prime Minister said, in earlier governments, this was impossible to even consider, but today even a small shopkeeper is selling their goods through this portal. He said, India is moving forward to achieve its goal of Viksit Bharat by 2047. The Prime Minister expressed happiness that over 2200 exhibitors are showcasing their products and services in UPITS. He said, Russia is country partner of this year's Uttar Pradesh International Trade Show. Mr Modi said, India is strengthening a time-tested partnership through this trade show.

The Chief Minister of Uttar Pradesh Yogi Adityanath welcomed Prime

Minister and said that this is Prime Minister's first visit to UP after the implementation of historic next-generation GST reforms. He said, Poor, farmers, women, youth, middle class, traders, small and medium enterprises, all communities and castes have received this Diwali gift. Mr. Adityanath informed that in the last four days a new kind of liveliness can be seen in the markets.

Later, the Prime Minister will visit Rajasthan and lay the foundation stone and inaugurate multiple development projects worth one lakh 22 thousand 100 crore rupees. He will also address a public function at Banswara this afternoon. In line with his commitment to transform India's power sector to ensure affordable, reliable, and sustainable power supply for all, the Prime Minister will lay the foundation stone of Anushakti Vidhyut Nigam Ltd's Mahi Banswara Rajasthan Atomic Power Project worth around 42 thousand crore rupees.

The Prime Minister will inaugurate and lay the foundation stone of green energy projects worth around 19 thousand 210 crores in Rajasthan. **Our correspondent reports that he will inaugurate solar projects at Phalodi, Jaisalmer, Jalore, and Sikar, among others.**

**(V/C- JITENDRA DWIVEDI)**

***The Mahi Banswara Rajasthan Atomic Power Project will be the second nuclear power project in the state, providing a significant boost to electricity generation in Rajasthan. It also marks a strong step towards ensuring affordable, reliable, and sustainable power supply across the country. Today, Mr. Modi will inaugurate and lay the foundation stone for several green energy projects, which will substantially enhance the nation's clean energy capacity. Various water resource projects will ensure a reliable water supply for thousands of villages and several towns, while also providing adequate water for irrigation to farmers. In addition, infrastructure and highway development projects will promote smoother and safer transportation. Furthermore, the launch of three new rail services in the state will further improve connectivity between Rajasthan and other northern states. Jitendra Dwivedi, Akashwani News, Banswara .***

**ANUPAM MISHRA/JITENDRA DWIVEDI/1112**

**NEELAM DP-I 25.09.2025**

**INDIA- MISSILE**

India has carried out the successful launch of the Intermediate Range Agni-Prime Missile from a rail-based Mobile launcher system. This next-generation missile is designed to cover a range of up to 2000 kilometres and is equipped with various advanced features. The first-of-its-kind launch carried out from specially designed rail-based Mobile Launcher, which can move on the Rail network without any preconditions that allowing the user to have a cross-country mobility and launch within a short reaction time with reduced visibility.

Defence Minister Rajnath Singh has congratulated the Defence Research and Development Organisation and the Strategic Forces Command (SFC) and the Armed Forces on the successful test of the Intermediate Range Agni-Prime missile. This successful flight test has put India in the group of select nations having capabilities that have developed canisterised launch systems from on the move rail network.

**<><>RAHISUDDIEN/0957**

**Rajnath**

Defence Minister Rajnath Singh today felicitated sanitation workers as part of the 'Swacchata hi Sewa' campaign, at Army Headquarters in New Delhi. On the occasion, Mr Singh said that the way 'Swach Bharat Abhiyan' has reached every person in the country in the form of a revolution is amazing. He added that the nation is celebrating Swachhata Diwas today as part of that revolution. Union Health and Family Welfare Minister and BJP president JP Nadda joined the Swachhata Hi Seva 2025 campaign in New Delhi.

**MK DP-I 25.09.2025**

**PREZ-VRINDAVAN**

President Droupadi Murmu will visit Vrindavan in Uttar Pradesh today. She will travel there by a special train from Safdarjung Railway Station. During her day-long stay at Vrindavan, the President will perform darshan and pooja at Shri Banke Bihari Temple, Nidhivan and Kubja Krishan Mandir. She will also visit Sudama Kuti, Vrindavan and perform darshan and pooja at Shri Krishna Janmsthan, Mathura.

**<><>AMAN/0858HRS**

**MK MP-II 25.09.2025**

**MORN. ICC-US SUSPENSION**

The International Cricket Council (ICC) has suspended the ICC membership status of USA Cricket. The decision was taken after USA Cricket's repeated and continued breaches of its obligations as a ICC Member under its Constitution. These include, the failure to implement a functional governance structure and lack of progress toward achieving National Governing Body status with the United States Olympic and Paralympic Committee. In a statement, the ICC said that the suspension is an unfortunate but necessary step to protect the long-term interests of the game.<><>

**cb/CHIRAG/ICC-CRICKET.COM/0600HRS**

**MK MP-I**

**25.09.2025**

**MORN. CDS TENURE EXTENDED**

The Appointments Committee of the Cabinet (ACC)has approved the extension of service of General Anil Chauhan as the Chief of Defence Staff (CDS) who shall also function as Secretary to the Government of India, Department of Military Affairs, upto 30th May 2026, or until further orders. General Chauhan was appointed as the CDS on 28th September 2022. He has been awarded with Param Vishisht Seva Medal, Uttam Yudh Seva Medal, Ati Vishisht Seva Medal, Sena Medal and Vishisht Seva Medal for his exemplary services to the Indian Army.<>

**cb/PIB/0435HRS**